

సాక్షి పల్నాడు

శుక్రవారం । 27 । అక్టోబర్ । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 4,012 క్యూసెక్కులు విడుదల చేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 525.30 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

పంచలోహ విగ్రహాలు అందజేత



మోపిదేవి: ఉత్తరచిరువోలులంకలోని పెద గురువమ్మ, చిన్న గురవమ్మ అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను హైదరాబాద్‌కు చెందిన నడకుదుటి రాజ్యలక్ష్మి, శంకర్ ఆలయ కమిటీ చైర్మన్ గోవిందరావుకు అందజేశారు.

న్యూస్‌రీల్

పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయం



మంగళగిరి: పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని ఏపీఎస్పీ అడిషనల్ డీజీపీ అతుల్ సింగ్ చెప్పారు. నగరంలోని ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో గురువారం పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని అతుల్ సింగ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పోలీసులు ప్రజా రక్షణకు కృషి చేస్తారని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీఎస్పీ బెటాలియన్ డీఐజీ బి.రాజకుమారి, కమాండెంట్ ఎస్ఎస్‌వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో ఆలస్యంగా నడిచిన రైళ్లు



చినగంజాం: సిగ్నల్ వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపంతో గురువారం చినగంజాం రైల్వేస్టేషన్ పరిధిలో పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. ఈనెల 14వ తేదీన ఇదే మాదిరిగా సిగ్నల్ వ్యవస్థలో సాంకేతిక లోపం తలెత్తడంతో రైళ్లు ఆలస్యంగా నడిచాయి. గేట్ మ్యాన్‌లు జెండాలు ఊపడం ద్వారా రైళ్ల రాకపోకలను కొనసాగించగలిగారు. అదే మాదిరిగా గురువారం కూడా సిగ్నల్ వ్యవస్థలో సాంకేతిక లోపం తలెత్తడంతో గేట్‌మ్యాన్‌లు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు గూడ్సు రైళ్లను సైతం నెమ్మదిగా పంపించారు. ఇందులో భాగంగా జనశతాబ్ది, కోరమాండల్, కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నెమ్మదిగా నడచాయి. సుమారు మూడున్నర గంటల పాటు రైళ్లు నెమ్మదిగా నడవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రైల్వే గేట్‌లు గంటల తరబడి మూసి ఉంచడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

రేపు కోటప్పకొండ ఆలయం మూసివేత

నరసరావుపేట రూరల్: చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని కోటప్పకొండలోని త్రికోటేశ్వర స్వామి దేవస్థానాన్ని ఈనెల 28న సాయంత్రం 4 గంటలకు మూసివేస్తున్నట్టు ఆలయ ఈఓ జి.శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. ఈనెల 29న ఉదయం 9 గంటలకు శైవాగమ శాస్త్రం ప్రకారం సంప్రోక్షణ జరిపి భక్తులను దర్శనానికి అనుమతిస్తామని వెల్లడించారు.

సంక్షేమ పథకాల అమలుకు తొలి ప్రాధాన్యం

గుంటూరు కొత్త ఆర్డీఓ శ్రీకర్



గుంటూరు వెస్ట్: రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుకు తొలి ప్రాధాన్యం ఇస్తామని గుంటూరు ఆర్డీఓ శ్రీకర్ తెలిపారు. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకుని తొలి పోస్టింగ్ గుంటూరు ఆర్డీఓగా రావడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ పని నేర్చుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. విశాఖపట్నంకు చెందిన శ్రీకర్ గ్రూప్–1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి డెప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ఆర్డీఓ పరిపాలనా అధికారి ఇస్మాయిల్, సిబ్బంది శ్రీకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నరకాసుర చిత్ర బృందం సందడి



పెదకాకాని: యువనటీనటులు రక్షిత్ అట్లూరి, అపర్ణా జనార్ధన్, సంకీర్తనా విపిన్ ప్రధాన పాత్రధారులుగా నటించిన నరకాసుర చిత్ర బృందం గురువారం వీవీఐటీ కళాశాలను సందర్శించింది. సెబాస్టిన్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం నరకాసుర. ఈ చిత్రం నవంబర్ 3న విడుదల కానున్నది. కార్యక్రమంలో చిత్రనటులు, వీవీఐటీ ప్రిన్సిపల్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రగతి నివేదిక : బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్ వేదికపై మంత్రి సురేష్, ఎమ్మెల్యేలు శివకుమార్, ముస్తఫా హఫీజ్‌ఖాన్, కిలారి రోశయ్య, ఎమ్మెల్సీలు పోతుల సునీత మర్రి రాజశేఖర్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మాణిక్యవరప్రసాద్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, కత్తెర సురేష్ కుమార్ తదితరులు

సామాజిక నీరాజనం

సామాజిక సాధికార జయభేరి మోగింది. వైఎస్సార్ సీపీ చేపట్టిన బస్సు యాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. గ్రామగ్రామాన ప్రజలు యాత్రకు బ్రహ్మరథం పట్టారు. మంత్రులు, ప్రజాప్రతినిధులకు అడుగడుగునా నీరాజనాలు పలికారు.

- వైఎస్సార్ సీపీ బస్సు యాత్రకు అపూర్వ స్వాగతం
- పాల్గొన్న మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్
- కొలకలూరు బాపయ్యపేటలో కుండల తయారీదారులతో మాట్లాడిన నేతలు
- సంప్రదాయ నృత్యాలతో సందడి చేసిన ప్రజలు



బ్రహ్మరథం : బస్సు యాత్ర వెంట కదులుతున్న ప్రజలు



ప్రభంజనం : తెనాలిలో బహిరంగ సభకు హాజరైన ప్రజలు

తెనాలిటౌన్/తెనాలిరూరల్/: వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార యాత్రకు గురువారం తెనాలి నియోజకవర్గంలో ఘనస్వాగతం లభించింది. మధ్యాహ్నం 3.40 గంటలకు కొలకలూరులో యాత్ర ప్రారంభమైంది. బాపయ్యపేట వద్ద ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పార్టీ నియోజకవర్గ నేతలు స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు తరలివచ్చారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్యేలు మహ్మద్ ముస్తాఫా, కె.పార్థసారథి, హఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, కల్పలతారెడ్డి, పోతుల సునీత, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు పాల్గొన్నారు.

సంక్షేమంపై శాలివాహనుల సంతృప్తి

తొలుత బాపయ్యపేటలో శాలివాహనుల కుండల తయారీని మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా? అని ప్రశ్నించారు. అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కుండల తయారీకి మట్టి కొరతగా ఉందని, మట్టి ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కార్మికులు కుర్రంపల్లి యలమందరావు, సందల సాంబయ్య, గుమ్మడిదల ఆంజనేయులు, సుబ్బారావు, సరిదల శంకరరావు, చల్లగిరి హనుమంతరావు, గుమ్మడిదల ఏడుకొండలు, రాజేశ్వరరావు కోరారు.

సంప్రదాయ నృత్యాల హోరు

మంత్రులు, ఎమ్మెల్యేల బృందానికి గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. యువకులు కర్రసాము ప్రదర్శించారు. వైఎస్సార్ సీపీ యువ నాయకుడు ప్రసాదం సురేష్ ఆధ్వర్యంలో జగనన్న తోడు బ్యానర్లను ట్రాక్టర్లకు కట్టారు. అత్తోటకు చెందిన ఎంపీటీసీ బొల్లిముంత పోతురాజు సహకారంతో ప్రసాద్ పంతులు ఆధ్వర్యంలో మహిళలు చెక్క భజన చేశారు. కొలకలూరుకు చెందిన రవి డప్పు కళాకారుల బృందం కనక తప్పెట్లతో హోరెత్తించింది.

మహానేతల విగ్రహాలకు పుష్పాంజలి

కొలకలూరు గ్రామ ప్రధాన సెంటర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి, అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం, తాడిశెట్టి మురళీమోహన్, తెనాలి మార్కెట్ కమిటీ చైర్మన్ అవుతు సీత నగేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కోడూరు స్వప్న, డీసీఎంఎస్ డైరెక్టర్ ప్రసాదం బాలగురవమ్మ, ఎంపీటీసీ సభ్యులు చెక్కా సీతమ్మ, కాలిశెట్టి ఫణికుమార్, నాగదేవిక, పినపాటి అనిల్‌కుమార్, కొలకలూరి నాగేశ్వరరావు, రావూరి రవిబాబు, కోడూరి రమేష్, కొలకలూరి పాపారావు, ప్రసాదం సురేష్, కొలెవరపు దేవయ్య, బూరెల దుర్గాప్రసాద్, తాడిబోయిన రమేష్, మద్దాలి శేషాచలం, కొమ్ము రాయల్, పేరం సంజీవరెడ్డి, కాకిదేవ సహాయం, వడ్డేశ్వరపు రజనీకాంత్, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు దానబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యాత్ర హైలైట్స్

- ఉమ్మడి గుంటూరు–కృష్ణా జిల్లాల పార్టీ పరిశీలకుడు, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి సాధారణ ప్రజలతో కలిసి అడుగులో అడుగేశారు.
- సాయంత్రం 5.13 గంటలకు నందివెలుగుకు యాత్ర చేరుకుంది. అక్కడ వివిధ వర్గాలతో మంత్రులు ముఖాముఖీగా మాట్లాడారు. నందివెలుగు సర్పంచ్ ధూళిపాళ్ల పవన్‌కుమార్ నేతృత్వంలో మంత్రులను సత్కరించారు.
- స్వచ్ఛ ఆహార రైతు ఉత్పత్తిదారుల సంఘం కిసాన్ బజారుకు మంత్రుల బృందం చేరుకుంది. సంఘ సభ్యులు మీసాల రామకృష్ణ, పి.నరేష్, డి.చుక్కయ్య యాత్రకు స్వాగతం పలికారు. అక్కడ మహిళల నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తుల స్టాళ్లను మంత్రులు పరిశీలించారు.
- నదివెలుగు ప్రధాన సెంటర్ నుంచి తెనాలి వరకు యాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలవర్షం కురిపించారు. జాషువానగర్, కంచర్లపాలెం, సోమసుందరపాలెం, కొలెవరం జంక్షన్ వద్ద మహిళలు, యువకులు పూలను జల్లుతూ అభిమానాన్ని చాటారు. సాయంత్రం 6.32 గంటలకు యాత్ర తెనాలి మార్కెట్‌లోని సభా వేదిక వద్దకు చేరుకుంది.



కుమ్మరించిన ఆదరణ : కుమ్మరి చట్రంను తిప్పుతున్న మంత్రి జోగి రమేష్



అభిమానం వెల్లువల : మత్స్యకారులతో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు



అడుగులో అడుగు : ప్రజలతో కలిసి నడుస్తున్న అయోధ్యరామిరెడ్డి, మర్రి రాజశేఖర్

సంఘటిత శక్తి

'పరపతి' పెరిగేలా

- పీఏసీఎస్‌ల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- సొసైటీల ద్వారా పెట్రోల్ బంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు, గోదాములు ఏర్పాటు
- తాజాగా ఐదు జన ఔషధి కేంద్రాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్



నరుకుళ్లపాడులో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన పెట్రోల్‌బంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు(ఫైల్)

యడ్లపాడు: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల(పీఏసీఎస్) బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. వీటి ద్వారా బహుళ ప్రయోజనాలను ప్రజలకు అందించేలా కృషి చేస్తోంది. సొసైటీల ద్వారా ఇప్పటికే రైతులతోపాటు స్వయం సహాయక సంఘాల పురోభివృద్ధికి తక్కువ వడ్డీకి రుణాలు అందించి కృషి చేస్తున్న విషయం తెలిసిందే. పీఏసీఎస్‌లను సంఘటిత శక్తిగా మార్చి ఆర్థికంగా మరింత పరిపుష్టం చేయాలనే లక్ష్యంతో వినూత్న వ్యాపార కేంద్రాల ఏర్పాటుకు సర్కారు శ్రీకారం చుట్టింది. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించింది. దీనిలో భాగంగా ఇప్పటికే పరపతి సంఘాల ద్వారా కామన్ సర్వీస్ సెంటర్లు, మల్టీపర్పస్ గోదాములు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసింది. తాజాగా జన ఔషధి కేంద్రాలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇవిగాక కమ్యూనిటీ హాల్స్, షాపింగ్‌మాల్స్ ఏర్పాటు వంటి ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి.

జిల్లాలో ఏర్పాటు చేసే వ్యాపార కేంద్రాలు ఇలా..

వ్యాపార కేంద్రాలు	మంజూరు	ఏర్పాటు
పెట్రోల్ బంకులు	4	2
కామన్ సర్వీస్ సెంటర్లు	59	58
మల్టీపర్పస్ గోదాములు	63	36

కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా వంద రకాల సేవలు

పల్నాడు జిల్లాలో మొత్తం 59 పీఏసీఎస్‌లు, ఒక రైతుసేవా కో–ఆపరేటివ్ సొసైటీ ఉన్నాయి. వీటి పరిధిలో కామన్ సర్వీస్ సెంటర్స్ (సీఎస్‌సీ) 59 మంజూరయ్యాయి. ఒక్కటి మినహా 58 ఏర్పాటయ్యాయి. వంద రకాల పౌర సేవలు అందిస్తున్నాయి.

'జన'రిక్‌కు జై

పీఏసీఎస్‌లకు లాభాలతోపాటు ప్రజలకు నాణ్యమైన మందులు అందించే దిశగా ప్రభుత్వం జనరిక్ ఔషధ కేంద్రాల ఏర్పాటుకు అనుమతిచ్చింది. దీనివల్ల ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలు అందుబాటులోకి రానున్నాయి. జిల్లాకు ఐదు జనరిక్ కేంద్రాలు మంజూరయ్యాయి. ఈపూరు, శావల్యాపురం, నాదెండ్ల, బొల్లాపల్లి, వినుకొండ మండలాల్లో ఏర్పాటు కానున్నాయి. ఈపూరు, శావల్యాపురం, నాదెండ్ల మండలాల్లో స్థల కేటాయింపు పూర్తయింది. స్టోర్ కోడ్‌లకు ప్రతిపాదనలు పంపారు. అవి వస్తే జన ఔషధి కేంద్రాలు కార్యరూపం దాలుస్తాయని సహకార శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

త్వరలో జన ఔషధి కేంద్రం



పీఏసీఎస్‌లను బలోపేతం చేయాలని ప్రభుత్వం శ్రమిస్తోంది. సొసైటీల ద్వారా షాపింగ్ కాంప్లెక్స్‌లు, కమ్యూనిటీ హాల్స్, గోదాములు, జనరిక్ ఔషధ కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తోంది. మా సొసైటీ పరిధిలో జన ఔషధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. స్టోర్ కోడ్ కోసం ప్రతిపాదనలు పంపాం. రాగానే జనరిక్ కేంద్రం ప్రారంభిస్తాం.

– టీసీహెచ్ అంజయ్య సీఈవో, నాదెండ్ల పీఏసీఎస్

బహుళ ప్రయోజనాలు



పీఏసీఎస్‌ల పరిపుష్టంతో ప్రజలకు బహుళ ప్రయోజనాలు అందుతాయి. ప్రస్తుతం సొసైటీల రూపురేఖలు మారుతున్నాయి. సంఘాల ద్వారా వ్యాపార కేంద్రాలు ప్రారంభిస్తున్నాం. దీనివల్ల పీఏసీఎస్‌లకు అదనపు రాబడితోపాటు ప్రజలకు మేలైన సేవలు అందుతాయి.

– యు.నాగశ్రీనివాసరావు, పల్నాడు డీసీఓ

పంటలకు 'నిల్వ'నీడ

సొసైటీల ద్వారా మొదటి దశలో మల్టీపర్పస్ గోదాములు 63 మంజూరయ్యాయి. వీటిలో 36 నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇవి రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. రెండోదశలో మరో 23 గోదాములు మంజూరయ్యాయి. వీటికి స్థల పరిశీలన ప్రక్రియ జరుగుతోంది.



ఈపూరు సొసైటీ ఆధ్వర్యంలో ముప్పాళ్లలో నిర్మించిన మల్టీపర్పస్ గోదాము

సొసైటీలకు ఇం'ధనం'

సొసైటీల ద్వారా జిల్లాలో నాలుగు పెట్రోల్ బంకులు మంజూరయ్యాయి. వీటిలో నరుకుళ్లపాడు, అంగలూరు గ్రామాల్లో బంకులు ఏర్పాటై అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రజలకు నాణ్యమైన ఇంధనం అందుతోంది. మరో రెండు బొల్లాపల్లి, కారుమంచి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్నాయి.



అంగలూరులో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన పెట్రోల్ బంకు

అరుణకీలాద్రి

ఇంద్రకీలాద్రికి కొనసాగుతున్న భవానీల రద్దీ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దీక్ష విరమణలకు విచ్చేసిన భవానీలతో ఇంద్రకీలాద్రి పరిసరాలు ఎరుపు వర్ణాన్ని సంతరించుకున్నాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భవానీల రద్దీ కొనసాగుతోంది. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభమైన భవానీల రద్దీ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. దుర్గమ్మ దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు ఆలపించిన అమ్మవారి కీర్తనలు, నామజపంతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. శుక్రవారం నుంచి అన్ని ఆర్జిత సేవలు భక్తులకు అందుబాటులోకి రానుండగా, అమ్మవారి దర్శనం నిమిత్తం దేవస్థానం అన్ని దర్శన టికెట్ల విక్రయాలను శుక్రవారం నుంచి ప్రారంభించనుంది.

తెల్లవారుజాము 4 గంటల నుంచే..

దసరా ఉత్సవాలు ముగిసి మూడు రోజులవుతున్నా భవానీల రద్దీ కొనసాగుతూనే ఉంది. తెల్లవారుజామున నాలుగు గంటలకు అమ్మవారికి సుప్రభాత సేవ అనంతరం భవానీలను దర్శనానికి అనుమతించారు. అయితే రాత్రి 12 గంటల నుంచే క్యూలైన్‌లో దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు, భవానీల తాకిడి పెరిగిపోవడంతో పోలీసులు ఆలయ అధికారులకు సమాచారం అందించారు. దీంతో రాత్రి 12.30 గంటలకు టోల్‌గేట్ల వద్ద నుంచి భక్తులను, భవానీలను కొండపైకి అనుమతించారు.



31న అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీలు

నరసరావుపేటఈస్ట్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీలను ఈనెల 31వ తేదీ, నవంబర్ 1వ తేదీలలో రెండురోజుల పాటు కృష్ణవేణి డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, వ్యాయామ అధ్యాపకుడు ఈదర ఆదిబాబు గురువారం తెలిపారు. వర్సిటీ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక చేయనున్నట్టు వివరించారు. పోటీలలో పాల్గొనే జట్టు క్రీడాకారులు తమ 10వతరగతి, ఇంటర్మీడియెట్ మార్కుల మెమోలు, ఆధార్ కార్డు, కళాశాల గుర్తింపు కార్డుతో హాజరు కావాలని తెలిపారు. వర్సిటీ పరిధిలోని కళాశాలల జట్లు పోటీలో పాల్గొనవచ్చని, తమ వివరాలను టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈదర ఆదిబాబును 9985373066 నంబరులో ఈనెల 30వతేదీ లోగా సంప్రదించాలన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
POLAR BEAR®
THE ICE CREAM SUNDAE ZONE
- Store Manager
- Asst. Store Manager
- Team Training Leaders
- Senior Guest Service Associate
- Trainee Guest Service Associate
Location : Guntur
91 99856 66576

రేపు జిల్లాస్థాయి అండర్-17 క్రికెట్ జట్ల ఎంపిక

మార్టూరు: ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి అండర్-17 క్రికెట్ బాలబాలికల జట్ల ఎంపిక నిర్వహించనున్నారు. ఈనెల 28 వతేదీ ఉదయం 9 గంటలకు మండలంలోని వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికలు ఉంటాయని పాఠశాల పీడీ రవి దేవరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలల బాలబాలికల ఎంపిక నిర్వహించనున్నామని, వివరాలకు 98485 61864 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

WANTED
Teachers who are expert in their subject, experienced in handling subjects of CBSE curriculum for primary and secondary subjects and are willing to walk extra mile to make their subjectinteresting.
Vacant : TGT Science, TGT Social, TGT English, PRT Maths, PROs-3 Nos (vinukonda) PROs- 3 Nos (Narsaraopet) Team Leaders-1, Librarian-1, IT Admin-1
Interested candidates may send their Resume immediately to hr@samsidh.in/ principal.vinukonda@samsidh.in
Samsidh International School
Vinukonda - 522647
Ph: 8519996992, 7842553350

WALK-IN-INTERVIEWS
Following Positions Are Required
- OFFICE MANAGERS
- MARKETING MANAGERS
- FRONT OFFICE EXECUTIVES
- COUNSELORS
- TELECALLING EXECUTIVES
- APPLICATION PROCESSING EXECUTIVES
- MARKETING EXECUTIVES
Min. Degree Qualification for all the above positions
Today & Tomorrow : 10 AM - 7 PM
Worldwide Edu Consultants
(Overseas Educational Consultants)
Lakshmipuram, 3rd Line, Near Union Bank, GUNTUR.
Contact : 9000 133 866

రేపు క్రోసూరులో మెగా జాబ్‌మేళా


ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: ఈనెల 28వ తేదీన క్రోసూరు జెడ్పీపాఠశాలలో జరిగే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గురువారం కోరారు. గుంటూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన జాబ్‌మేళా గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరుగుతున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, బీటెక్, ఎంబీఏ చదువుకున్న నిరుద్యోగులు ఈ మేళాకు హాజరై ఉద్యోగాలు పొందాలని కోరారు. మేళాకు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్‌నంబర్, పాస్‌పోర్టు ఫొటోలు వెంట తెచ్చుకోవాలన్నారు. ఉదయం 9 గంటలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని, 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్, హెటిరో డ్రగ్స్, స్కిల్ క్రాఫ్ట్, మదర్సన్ సుమీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యొకోహమా, జయలక్ష్మీ ఆటోమేటివ్స్ వంటి కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు వివరించారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వివరాలకు రామకృష్ణారెడ్డి (8074393466), ఖాదర్‌బాషా (9440988148)లను సంప్రదించవచ్చునన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో సురక్ష వైద్య శిబిరాలు

నరసరావుపేట: జిల్లాలోని ఏడు ప్రాంతాల్లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు డీఎండీహెచ్‌ఓ డాక్టర్ బి.రవి గురువారం పేర్కొన్నారు. గురజాలలోని పులిపాడు గ్రామ సచివాలయం, క్రోసూరులోని దొడ్లేరు సచివాలయం, నరసరావుపేట మండలంలోని పెదరెడ్డిపాలెం సచివాలయం, పెదకూరపాడు కాసిపాడు గ్రామంలోని ఎంపీపీఎస్ స్కూలు, చిలకలూరిపేట పురుషోత్తమ పట్నంలోని ఎంపీఎల్‌పీఎస్ ఆది ఆంధ్ర కాలనీ, సత్తెనపల్లి యూపీహెచ్‌సీ జిల్లా పరిషత్ హైస్కూలు, పిడుగురాళ్ల సంజీవరెడ్డి యూపీహెచ్‌సీ బీఆర్‌జీసీ స్కూలులో క్యాంపులు నిర్వహిస్తామని డీఎంహెచ్‌ఓ పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు మేలు


సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు, అధికారులు

మార్టూరు: వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్ విజయనిర్మల రైతులకు సూచించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం శాస్త్రవేత్తలు, అధికారులు రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్టూరు సబ్ డివిజన్ పరిధిలోని 4 మండలాల రైతులు రబీ సీజన్‌లో వరి, మొక్కజొన్న పంటల సాగుకు బదులు మినుము, పెసర, జొన్న నల్లరేగడి భూముల రైతులు శనగ పంటలు సాగు చేయాలని ఆమె కోరారు. డాట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఓబయ్య మాట్లాడుతూ శనగ పంట అధిక దిగుబడులకు ఎన్‌బీఈజీ బ్యాగ్ 47,49 రకాలు మేలని రైతులు నంద్యాల రీసెర్చ్ సెంటర్ ద్వారా పొందవచ్చని తెలిపారు. డాక్టర్ మంజుల మాట్లాడుతూ మినప పంట అధిక దిగుబడులతో పాటు పల్లాకు తెగుళ్ల తట్టుకోవటానికి ఎల్‌బీజీ-904, పీయూ-31, టీబీజీ-104, పీ-9 రకాల విత్తనాలు సాగు కోసం వినియోగించుకోవాలన్నారు. నీటిఎద్దడి కారణంగా రైతులు బిందు సేద్యం, తైవాన్ స్ప్రేయర్‌లు, మినీ ట్రాక్టర్‌లు వినియోగించాలని అవసరమైన రైతులకు ఉద్యానశాఖ ద్వారా రాయితీపై రైతులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఉద్యాన, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు బి.హనుమంతనాయక్, వి.కిరణ్‌కుమార్, వై.పద్మావతి, ఎస్‌వీపీ కుమారి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెంట్యాల సత్యనారాయణ, నాలుగు మండలాల రైతులు, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత పల్లెల్లో అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదు

గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు, పక్కన ఎమ్మెల్సీ ఏసురత్నం, మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి

గురజాల: ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో చిచ్చుపెట్టి అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సహనంతో ఉన్నారని సహనం కోల్పోతే తెలుగుదేశం పార్టీ వారు తట్టుకోలేరని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నగర పంచాయతీలోని జంగమహేశ్వరపురంకు చెందిన కూనిరెడ్డి కృష్ణారెడ్డిని 23వ తేదీ రాత్రి టీడీపీ వారు అతి కిరాతంగా కత్తులతో వేటకొడవళ్లతో దాడి చేసి హత్య చేసిన విషయం విధితమే. కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డిలు పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ సామాన్యమైన కార్యకర్తను క్రూరంగా నరికి చంపడం బాధాకరమన్నారు. కృష్ణారెడ్డి హత్య కేసులో నిందితులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేసులో నిందితులను, వారిని హత్య చేసేందుకు ప్రేరేపించిన వారిని ఎవరినీ వదిలి పెట్టమన్నారు. మరలా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు చేపట్టే విధంగా ఉండాలన్నారు. హింసపై ఉక్కుపాదం మోపే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇటువంటి అల్లర్లు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేద్దామనుకుంటే కుదరదన్నారు. ప్రజలు టీడీపీని తరిమికొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. హత్య వెనుక మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఉన్నా, మండల నాయకులు ఉన్నా వదిలిపెట్టేది లేదన్నారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ కృష్ణారెడ్డిని స్పెషలిస్టులు నరికి చంపినట్లు ఉందని ఫ్యాక్షనిస్టుల పనిలా లేదన్నారు. అనంతరం అనారోగ్యంతో మృతిచెందిన గొట్టిముక్కల రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్‌లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, రైల్వే బోర్డు కమిటీ మెంబర్ కొమ్మినేని రవి శంకర్, పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏసోబు, మాజీ ఎంపీపీ వీరంరెడ్డి అమరారెడ్డి, బాసిరెడ్డి ఇష్టకామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కె.అంద్రెయ్య, ముస్లీం మైనార్టీ నాయకుడు షేక్ నాగులుమీరా, గడిపూడి చెన్నయ్య, కె.అనిల్‌కుమార్ , గిరిబాబు ఉన్నారు.

రోడ్డుప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి


సంఘటనా స్థలంలో నాగేశ్వరరావు మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

సత్తెనపల్లి: రోడ్డుప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతిచెందిన సంఘటన సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం వినాయకుని గుడివద్ద గురువారం రాత్రి జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలాఉన్నాయి. సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన మందా నాగేశ్వరరావు (55) సత్తెనపల్లి నుంచి ఆటో నడుపుకొంటూ వెళ్తుండగా గుంటూరు నుంచి సత్తెనపల్లి వైపు ఆర్టీసీ బస్సు వస్తుంది. బస్సును ఆటో ఢీకొట్టడంతో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందాడు. నాగేశ్వరరావు మద్యం సేవించి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. సంఘటనా స్థలాన్ని సత్తెనపల్లి రూరల్ పోలీసులు సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

5వ తేదీ నాటికి ఆన్‌లైన్ పనులు పూర్తిచేయాలి

జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్


వీఆర్‌ఓల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న జేసీ ఎ.శ్యాంప్రసాద్

క్రోసూరు: మండలంలో భూసర్వే పనులు పూర్తిచేసుకున్న మూడు గ్రామాల ఆన్‌లైన్ పనులు నవంబర్ 5వ తేదీ కల్లా పూర్తిచేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ రెవెన్యూ సర్వేయర్లను ఆదేశించారు. మండలంలో జరుగుతున్న భూసర్వే పనులు పరిశీలించేందుకు జాయింట్ కలెక్టర్ గురువారం క్రోసూరు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. జేసీ వెంట ఆర్డీఓ బీఎల్ఎన్ రాజకుమారి ఉన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, వీఆర్వోలు, సర్వేయర్లతో మాట్లాడుతూ ఎన్ని గ్రామాల్లో సర్వే పనులు జరుగుతున్నాయి, ఎన్నిగ్రామాల్లో పూర్తిచేసారో అడిగి తెలుసుకున్నారు. దీనిపై తహసీల్దార్ వివరిస్తూ మండలంలో ఆరు గ్రామాల్లో సర్వే పనులు చేపట్టగా వాటిలో బాలెమర్రు 972 ఎకరాలు, అనంతవరం 1000 ఎకరాలు, గరికపాడు 1440 ఎకరాల్లో సర్వేపనులు పూర్తిచేయటం జరిగిందన్నారు. ఆన్‌లైన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై జేసీ మాట్లాడుతూ ఆ మూడు గ్రామాల ఆన్‌లైన్ పనులు నవంబర్ ఐదు కల్లా పూర్తి చేసి నివేదిక అందించాలన్నారు. ఆయా గ్రామాల వీఆర్ఓలు, సచివాలయ సర్వేయర్లు, మండల సర్వేయర్ చిరంజీవి పాల్గొన్నారు.

రీ సర్వే రికార్డుల పరిశీలన..

రాజుపాలెం: భూములు రీ సర్వే చేసే సమయంలో రైతులందరు పాల్గొనే విధంగా చూడాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వీఆర్‌ఓలకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జేసీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చౌటపాపాయపాలెం, రాజుపాలెం, రెడ్డిగూడెం గ్రామాలలో జరుగుతున్న రీ సర్వే రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రీ సర్వేలో ఎక్కువ మంది రైతులు పాల్గొనే విధంగా ఇంటింటికి తిరిగి చెప్పాలని, దండోరా వేయించాలని లౌడ్ స్పీకర్ల ద్వారా ప్రచారం చేయించాలని తెలిపారు. తప్పులు లేకుండా త్వరగా పూర్తిచేయాలని చెప్పారు. ఆయన వెంట సత్తెనపల్లి ఆర్డీఓ రాజకుమారి, తహసీల్దార్ ఉన్నీస్సాబేగం, డీటీ నళిని తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ AP ఓపెన్ స్కూల్ నందు డైరెక్టు10th,ఒకే సంII లో ఇంటర్‌లో ప్రవేశానికి ఆఖరి అవకాశం 30-10-2023. సంప్రII శ్రీ సత్యసాయి కాలేజీ, 4/18, బ్రాడీపేట, గుంటూరు 9346446079
■ డిగ్రీ (BA, B.Com, BBA, B.Sc) తప్పినవారికి డైరెక్ట్‌గా డిసెంబర్-2023లో జరుగు పరీక్షల ద్వారా పూర్తి చేసుకునే అవకాశం. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి కూడా మంచి అవకాశం. 7386406839
■ 10th, ఇంటర్(ఒకేసంIIలో), డిగ్రీ(1-IసంIIలో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్రII శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt 8008145999

REAL ESTATE
FLAT FOR SALE
■ గుంటూరు శ్రీనగర్ 7/7, లూర్దు స్కూల్ వెనుక RR రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు A4 ఫ్లాట్ (తూర్పు ఫేసింగ్, 1215SFT) అమ్మకమునకు కలదు. 9441471911

PLOT FOR SALE
■ దీపావళి Spl Offer : రిజిస్ట్రేషన్ చార్జెస్ ఫ్రీ. బంధ్రివనం @ అద్దంకి 22 సెంట్స్ 90 మొక్కలతో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో ధర కేవలం రూ.7 లక్షలు మాత్రమే. ఫోన్: 89781 62222

SERVICES
■ మీరు పోగొట్టుకున్నా / కాలినా / చిరిగినా /10th, ఇంటర్, డిగ్రీ మొII సర్టిఫికెట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ పేరు మార్పిడికి గైడెన్స్, స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు 9849185616
■ వ్యక్తిగత వ్యవసాయ భూములకు పర్సనల్ రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. సంప్ర: 9094053557

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 91699 22299

WANTED
■ గుంటూరు బ్రాడీపేటలోని ప్రముఖ ఎడ్యుకేషన్ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ ఆఫీస్ స్టాఫ్ కావలెను. మంచి జీతం. సంప్రII 8008145999

■ గుంటూరుజిల్లాలో, నరసరావుపేట, వినుకొండ పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, ఒంగోలులలోని ప్రవేటు బ్యాంకులలో పనిచేయుటకు యువతీ/ యువకులు కావలెను.Qul:7th-PG 7386878373
■ Wanted Female Record Assistants cum Telecallers Qualification Any Degree / B.Tech. Salary:10,000/- to 12,000/- Master Minds, 3/11, Brodipet, Guntur. Contact: 9100024059
■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 08341800348
■ సబ్ డీలర్స్ కావలెను. భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన 3 వీలర్ ఆటోకు సంబంధించి తెనాలి, రేపల్లె, బాపట్ల, నరసరావుపేట, పిడుగురాళ్ళ, మాచర్ల, మంగళగిరిలో డీలర్స్ కావలెను. 9246480889
■ Wanted Teachers upper school, Telugu / Social / Science, Lower school Maths and early childhood, supporting staff 80195 35088 E-Mail:prasana@moriahschool.com
■ సిటీజంలో జరాక్స్8/1 అరండల్‌పేట గుంటూరులో పనిచేయుటకు 10th/ఇంటర్ చదివిన M/F & కంIIఆపరేటర్(M) కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. సంప్ర: 94410 65559
■ పల్నాడు జిల్లాలోని అన్ని మండలాలవారిగా గ్రామాలవారిగా నిరుద్యోగ యువతీ/యువకులు జాబ్ చేయుటకు కావలెను. జీవితంలో మంచి పొజిషన్‌లో ఉండాలి అనుకున్నావారు సంప్రII 8143108727
■ Wanted Male Campus incharges, Qualification Any Degree Must be married Salary Upto: 20,000/- place of work Master Minds College, Guntur. Contact: 9248733344
■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థనందు డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ M/Fకావలెను.అ:10th ఆపైన, వ:18-35సంII జీతం:12000 7569525896, 7004197266
■ తెనాలిలోని ప్రముఖ కాలేజీ హాస్టల్‌లో 50 మందికి వంట చేయుటకు వంట వారు కావలెను. వైష్ణవి జూనియర్ కాలేజ్, స్టేషన్ రోడ్, తెనాలి. సంప్రII 9290769284
■ Wanted girls aged 18-24years to work as Sales girls in a jewellery SHowroom, Uttam Jewellers, Main Road, Fruit Market, Lalapet Guntur. Cont: 9700311201
■ ప్రముఖ సెక్యూరిటీ సర్వీస్ నందు గుంటూరులో మంగళదాస్ నగర్ ఆటోనగర్ లక్ష్మీపురం ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. నైట్ డ్యూటీస్ కంపు. 12 గంటల డ్యూటీ 96761 07661
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్రII 9177736926.

■ రామకృష్ణ గ్రూప్. (AP No.1) VJA, HYD శ్రీమంతులఇళ్లలో వృద్ధుల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను / 24x7 పంపగలము. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ 91608 91122, 92814 52838
■ P&G Company (Vicks, Tide, Gillette) కంపెనీలో గుంటూరు, నరసరావుపేట, తెనాలి, రేపల్లె, గురజాల Locationలో పనిచేయుటకు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Salary 15K to 20K with Any Degree (Two Wheeler Mandate) గుంటూరు, నరసరావుపేట Locationలో పనిచేయుటకు సేల్స్ టీం లీడర్స్ (M/F) కావలెను. Salary 20K to 30K with Any Degree (Two Wheeler Mandate). గుంటూరు, నరసరావుపేటలో బ్రాంచ్ ఇంచార్జ్ Any Degree with Excel knowledge. తెనాలిలో కంప్యూటర్ ఆపరేటర్ Any Degree with Excel knowledge. గుంటూరు, నరసరావుపేటలో డెలివరీ బాయ్స్, మర్చండైజర్స్ (M) with 10th qualification Salary 13K to 14K 82973 12348, 95812 34542, 95812 34504
■ స్టార్ హోమ్ కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బేబీకేర్ ఇంటి/వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం: 18K-25K, రూం+భోజనం ఉచితం. ఏజెంట్ కమీషన్ కలదు. ఫోన్: 94904 82881, 86398 28228
■ Wanted Team Leaders and Collection Executives in Guntur District, Gorantla, Narasarao pet, Sattenapalli, Salary and Incentives. 89775 75555, 90525 24750.
■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులకు, పేషెంట్స్‌కు, పిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. స్త్రీ వసతి+భోజనం. జీ: 20K, ఫోన్: 8977639662, 8977639663
■ Bank Jobs Wanted Acquisition and Relationship Managers for a Reputed Banks in Guntur and Vijayawada. any Degree Sal: 20K to 45K Cash Management Executives ITI or Diploma Sal: 15K to 18K Age: Below 30 Charges Applicable: Contact: 9059972798, 9676843917

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి పనిచేయడం లేదా ఏదైనా ఒప్పందానికి సిద్ధపడడం మీ పాఠకులు పూర్తి బాధ్యతతో చేయాలి. ప్రకటనదారులు తెలిపిన వివరాలు, ఉత్పత్తులు సరైనవో కాదో చూసుకొని సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్‌హౌస్



ఓపెన్ హౌస్‌లో ఆయుధాలు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట: అసాంఘిక శక్తుల అణచివేత, శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, దర్యాప్తులో పోలీసులు తీసుకునే చర్యల గురించి వివరించడమే ఓపెన్ హౌస్ ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమాలలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీసులు విధి నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే సాధనాల ప్రదర్శన (ఓపెన్ హౌస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) డి.రామచంద్రరాజు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో ఉపయోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమం నిర్వహించడం వలన సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు నిర్వర్తించే విధులు గురించి విద్యార్థులకు అవగాహన ఏర్పడి తద్వారా ప్రేరణ పొందుతారని, యువత పోలీస్ శాఖ, ఇతర భారత బలగాలలో సేవలందించేందుకు ముందుకు రావడం జరుగుతుందన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు వివిధ ఆయుధాలు, సాంకేతిక పరికరాల వివరాలు, వాటి పనితీరు, వాటి ఉపయోగాలు గురించి జిల్లా అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డీఎస్పీ మహేష్, ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, రవికిరణ్, రమణారెడ్డి, వెంకటరమణ వివరించారు. నేర దర్యాప్తులో ప్రముఖ పాత్ర పోషించే జాగిలాలతో ప్రదర్శన చేసి చూపించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న స్ఫూర్తితోనే సంక్షేమ సేవలు

- బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ
- నండూరు, చిన్నఇటికంపాడులో ఉచిత నేత్ర జ్యోతి వైద్యశిబిరాలు
- 816 మంది వయో వృద్ధులకు నేత్ర పరీక్షలు
- విద్యాదీవెన కింద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ


నేత్ర పరీక్షలు చేయించుకుంటున్న నండూరు గ్రామస్తులు

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): సామాన్యుల జీవితాలు సంతృప్తికరమైన కళ్లతో, చెరగని చిరునవ్వుతో ఉండాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ ఏపీలో సంక్షేమ పాలనను అందిస్తున్నారని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అన్నారు. పొన్నూరు మండలం నండూరు గ్రామ పరిధిలోని నండూరు, చిన్న ఇటికంపాడులో గురువారం జరిగిన ఉచిత నేత్ర జ్యోతి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు పింఛన్‌ను ఇంటి వద్దకే పంపిణీ చేయిస్తున్న ఏకైక సీఎం జగనన్న మాత్రమేనని వివరించారు. చరమాంక జీవితంలోనూ కుటుంబాల కోసం అహర్నిశలు శ్రమిస్తూ, కంటి చూపు పట్ల వృద్ధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నేత్ర సమస్యలను పిల్లలకు చెప్పుకోలేక, అంధకారంలోనే జీవితాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో బజరంగ్ బృందం నండూరు గ్రామంలో గడప గడపకు వెళ్లి, కంటి చూపుతో బాధపడే వృద్ధుల వివరాలు సేకరించిందని తెలిపారు. దీంతో వయో వృద్ధుల సౌకర్యార్థం నేత్రజ్యోతి ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో నిష్ణాతులైన వైద్య బృందంతో 816 మందికి నేత్ర పరీక్షలు చేపట్టినట్లు తెలిపారు. వీరిలో కళ్లజోళ్లు అవసరమైన వారికి రోజుల వ్యవధిలో ఇదే గ్రామంలో ప్రత్యేక కార్యక్రమంతో వారికి పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. శిబిరానికి వచ్చే వారి సౌకర్యార్థం ఆటో వసతి కల్పించగా, ట్రికాన్ క్లినిక్స్ గుంటూరు వారు గ్రామస్తులకు ఫిజియోథెరపీ సేవలు అందించారు. అనంతరం బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాదీవెన కింద నండూరి గ్రామంలోని 220 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అందించారు.

యార్డుకు 21,157 బస్తాల మిర్చి రాక

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 21,157 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 20,162 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.10,500 నుంచి 25,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.12,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.10,800 నుంచి 25,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.14,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 8,692 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

లారీ ఢీకొని గొర్రెల కాపరి దుర్మరణం

ఘటనలో భార్యకు తీవ్రగాయాలు

తాడేపల్లి రూరల్: పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త అక్కడికక్కడే మృతిచెందగా, భార్యకు తీవ్రగాయాలయ్యాయి. తాడేపల్లి ఎస్సై శ్రీనివాసరావు కథనం ప్రకారం పెదకాకాని మండలం నంబూరుకు చెందిన నల్లబోతుల నాగరాజు (40), నాగమల్లేశ్వరిలు గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరూ గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై విజయవాడలోని శుభకార్యానికి వెళుతున్న సమయంలో తాడేపల్లి పాతూరు రోడ్డు వద్ద కంటైనర్ లారీ ఢీకొంది. ప్రమాదంలో నాగరాజు లారీ కిందపడడంతో తల, ఇతర భాగాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. భార్య రోడ్డుపక్కన పడడంతో తీవ్రగాయాలయ్యాయి. వైద్య చికిత్స నిమిత్తం 108 సహాయంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

సర్వేలో లోపాలు తలెత్తనివ్వొద్దు

తెనాలిఅర్బన్: స్టేట్ ఎడ్యుకేషన్ ఎచ్యూవ్‌మెంట్ సర్వేలో ఎటువంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని డిస్ట్రిక్ కమాన్ ఎగ్జామినేషన్ బోర్డు డైరెక్టర్ జి.లలితాప్రసాద్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సత్య కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. నందులపేటలోని ఎస్‌ఆర్‌వి డిగ్రీ కళాశాలలో గురువారం సర్వేపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ సర్వేకు సంబంధించిన ఫీల్డ్ లెవల్ ఇన్విజిలేటర్స్‌గా డిగ్రీ విద్యార్థులు వ్యవహరించనున్నట్లు చెప్పారు. నవంబర్ మూడవ తేదీ నుంచి తెనాలి, కొల్లిపర మండలాల్లోని ఎంపిక చేసిన స్కూల్స్‌లో మూడు, ఆరు, తొమ్మిది తరగతులు చదివే విద్యార్థులు అభ్యాసన స్థాయి, సామర్థ్యాలను సర్వే ద్వారా పరీక్షించనున్నట్లు చెప్పారు. సుమారు 75 మంది డిగ్రీ విద్యార్థులను ఫీల్డ్ ఇన్విజిలేటర్స్‌గా తీసుకోవడం జరుగుతుందన్నారు. సర్వేకు ముందు రోజు డిగ్రీ విద్యార్థులు కేటాయించిన పాఠశాలలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలకు సంబంధించిన వివరాలు, పరీక్ష రాబోయే విద్యార్థుల పేర్లు, ఐడీ కార్డులను తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు ఉన్నట్లయితే వారికి కోసం అదనపు సమయాన్ని కేటాయించాలన్నారు. ఇప్పటికే ప్రధానోపాధ్యాయులకు సర్వేకు సంబంధించిన సూచనలు, శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేకు ఇన్విజిలేటర్స్‌గా వ్యవహరించే వారికి గౌరవవేతనం ఇస్తారని వివరించారు. ఎంఈవో-2 జయంతిబాబు మాట్లాడుతూ సర్వేకు సంబంధించిన ఎటువంటి సందేహాలున్నా తనను సంప్రదించాలన్నారు. సమావేశంలో కొల్లిపర మండల విద్యాశాఖ అధికారిణి వి.రూనీస్సలత, పలువురు ఉపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పురపాలక సంఘం- చిలకలూరిపేట
ఆర్.ఓ.సి.నెం.149/2022/ఎ2 తేది: 26.10.2023
బహిరంగ వేలం నోటీసు
చిలకలూరిపేట పురపాలక సంఘమునకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు అయినటువంటి శ్రీ సోమేపల్లి సాంబయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం. 6(జనరల్ కేటగిరి), శ్రీ కాసు వెంగళరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ షాపు రూము నెం 7 మరియు 14 (జనరల్ కేటగిరి స్వయం శక్తి సంఘాలకు), ప్రకాశం బిల్డింగ్-2 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.31(జనరల్ కేటగిరి), ప్రకాశం బిల్డింగ్-1 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.3(ఎస్.సి కేటగిరి), ప్రత్తిపాటి శల్లారావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపు రూము నెం.15(జనరల్ కేటగిరి)లకు బహిరంగ వేలం నిర్వహించబడును.
సాధ్యమైన సదరు షాపు రూములను స్వాధీనం చేసిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు గుత్త హక్కులను కల్పించుటకు గాను ది.30.10.2023 అనగా సోమవారం సాయంత్రం 4.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం నందు శ్రీయుత మున్సిపల్ కమీషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన అధికారిచే గాని షాపు రూముల బహిరంగ వేలంపాటలు నిర్వహించబడును.
గడువునకు మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పనిచేయువేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.
కమీషనరు, చిలకలూరిపేట పురపాలక సంఘం